www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
బుధవారం 30, అక్టోబర్ 2024
పేజీలు: 04



# ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్‌రెడ్డి

- రేవంత్‌రెడ్డికి పాలనపై పట్టులేదు
- హామీలు మరిచిన రేవంత్‌ను క్షమించమని దేవుడిని కోరితే తనపై కేసులా..?
- వనపర్తి రైతు నిరసన దీక్షలో హరీష్‌రావు



వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్‌న్యూస్ -(జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి):

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇక మీదట** ఎనుముల రేవంత్ కు బదులు ఎగవేతల రేవంత్ రెడ్డిగా పిలవాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన రైతు నిరసన దీక్షకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన పై ఏమాత్రం పట్టులేదని అందుకే తన ఇంటి చుట్టూ రక్షణగా ఉండే ప్రత్యేక పోలీసు బలగాలను సైతం తండ్రీ కొడుకును నమ్మనట్టుగా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. దేవుళ్ళపై ఒట్టు పెట్టి మాట తప్పితే రాష్ట్రానికే అరిష్టమని వేద పండితులు చెప్పారని దేవుళ్ళపై ఒట్టు పెట్టిన పాపాత్ముడైన రేవంత్ రెడ్డిని మిగతా 2లో..

# కేసీఆర్ రాజకీయం ఏడాదిలో ముగుస్తుంది

## సీఎం రేవంత్ హాట్ కామెంట్స్



నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, శ్రావణ్:

**కెసిఆర్ రాజకీయం ఏడాదిలో ముగుస్తుందని** ఆ తర్వాత కెసిఆర్ అనే పదమే వినిపించదని సీఎం రేవంత్ సంచలన కామెంట్స్ చేశారు, ఆయన కుటుంబంలో గొడవలు నడుస్తున్నాయి బావతో బావమరిది రాజకీయం ముగుస్తుంది. కెసిఆర్ ఉనికి లేకుండా కేటీఆర్ ను వాడడు త్వరలో కేటీఆర్ ఉనికి లేకుండా బావ హరీష్ రావుని వాడుతాడు వీళ్ళిద్దరిని ఎలా డీల్ చేయా లో మాకు బాగా తెలుసు రాజ్ పాకాల ఇంట్లో క్యాసినో కాయిన్స్ విదేశీ మద్యం దొరికాయి. దీపా వళి పండుగా అని ఎలా అంటారు? బిఆర్ఎస్‌ని నమ్మే పరిస్థితుల్లో తెలంగాణ ప్రజలు లేరు. దీపా వళి అంటే ఇంట్లో కాల్చుకునే చిచ్చు బుడ్లను చూసాం కానీ కేటీఆర్ బావమరిది ఇంట్లో సారా బుడ్లను చూసాం అని సీఎం రేవంత్ అన్నారు.

# జూనియర్ లెక్చరర్‌గా ఎంపికైన దళిత ఆణిముత్యం



తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్) -అక్టోబరు 29:

**పాలకుర్తి నియోజకవర్గం, తొర్రూర్** మండలం, మాటేడు గ్రామానికి చెందిన మహంకాళి రుద్రమరాజు సాయిలు జూనియర్ లెక్చరర్‌గా సెలెక్ట్ అయ్యాడు. నిరుపేద కుటుంబంలో జన్మించిన రుద్రమరాజు, చదువు మాత్రమే పేదవారి జీవితాన్ని మార్చగలదని నమ్మకంతో పాఠశాల రోజుల నుంచే చాలా కష్టపడి చదువుకున్నాడు, అతని విద్యాభ్యాసం అంతా గవర్నమెంట్ స్కూల్, కాలేజ్ లోనే సాగింది. తర్వాత పూర్తి చేసి, మొదటి ప్రయత్నంలోనే తొలిసారి ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు. ఇంకా పెద్ద ఉద్యోగం సాధించాలి అనే లక్ష్యంతో ఒక ప్రక్క టీచర్ గా చేస్తూనే ఉన్నత చదువులు పూర్తి చేశాడు, ఇన్ని రోజులు ఎంతో కష్టపడి చదివాడు, దాని ఫలితంగా నిన్న తెలిపిన జూనియర్ లెక్చరర్ (హిస్టరీ)లో విజయం సాధించాడు. అతని విజయంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ఆనందం వ్యక్త పరిచారు. రుద్రమరాజు చదువుతో పేదరికాన్ని జయించి మంచి ఉద్యోగం సాధించి ఈ తరం పేద కుటుంబంలోని విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడు. నేటి ఫోకస్ న్యూస్ తరపున మహంకాళి రుద్రమరాజుకి హృదయ పూర్వక శుభాకాంక్షలు.

# ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి





(మొదటిపేజీ తరువాయి..)

క్షమించి ప్రజలను కాపాడాలని యాదాద్రి లక్ష్మీనర సింహస్వామిని కోరితే తనపై కేసులు పెట్టడమేమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుళ్ళపై ఒట్లు పెట్టి మాట తప్పిన రేవంత్ రెడ్డిని ప్రశ్నించిన పాపానికి తిట్లు, కేసులు తప్పితే పాలన గాడి తప్పిందని పెదవి విరిచారు. డెడ్ లైన్‌లు మారడం హెడ్ లైన్‌లు మార్చడం ప్రజలను వంచించడమే రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ పోరాటంతో ప్రభుత్వం కదలిక వస్తోందని పోరాటం వల్లే విద్యుత్ చార్జీలు పెంచకుండా ప్రభుత్వం వెనకడుగు వేసిందని అన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజా ప్రతినిధుల వేతనాలు కోత పెట్టి రైతుబంధు అందించిన మొనగాడు కేసిఆర్ అని వ్యాఖ్యానించారు. అధికారంలోకి రాకముందు మూడు పంటలకు రుణమాఫీ ఇవ్వాలని డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఒక పంటకు కూడా రైతు బంధు ఇవ్వలేదని మండిపడ్డారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు 2500 చొప్పున ఇప్పటివరకు ఒక్కొక్కరికి 25వేల చొప్పున పింఛన్దారులకు 4000 చొప్పున నేటికీ 20,000 బకాయిలు ఉన్నాయని బకాయిల తో సహా చెల్లించే వరకు రేవంత్ రెడ్డిని వదిలి పెట్టమ న్నారు. బిఆర్ఎస్ న్యాయ పోరాటం వల్ల మూసి బాధితు లకు చెందిన 456నివాసాలను కూల్చకుండా న్యాయస్థా నాల ద్వారా స్టే తెచ్చామని చెప్పారు. ప్రతిదీ ఎగవేత ధోరణిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగు తున్నారని ఇకనుంచి ఎనుముల కాదు ఎగవేతల రేవం త్ రెడ్డి అని పిలుస్తామని పిలవాలని కూడా ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఢిల్లీకి మూటలు పంపేందుకే మూసీ నదిని ముందుకు తెచ్చారు..

రాష్ట్ర ముఖ్యమంత్రిగా కుర్చీని కాపాడుకునేందుకు ఢిల్లీకి మూటలు పంపేందుకే మూసీ నదిని ముందుకు తెచ్చారని హరీష్ రావు ఎద్దేవా చేశారు. మూసి సుందరీకరణకు లక్షల కోట్లు ఖర్చు చేసే రేవంత్ రెడ్డి రైతుల రుణమాఫీకి డబ్బు లేదని చెప్పడం విడ్డూరంగా ఉందని దుయ్యబడ్డారు. రుణమాఫీ తో పాటు రైతుబంధు ఇచ్చేందుకు ఆధార్ కార్డు లేదని, రేషన్ కార్డు లేదనే సాకులతో పూర్తిస్థాయి రుణమాఫీ చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. 2023 డిసెంబర్ 9నే రుణమాఫీ చేస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రగల్భాలు పలికి జోగులాంబ అమ్మవారితో పాటు రాష్ట్రంలో ఉన్న అందరి దేవుళ్ళ మీద ఒట్లు పెట్టి మాట తప్పడం రాష్ట్రానికి అరిష్టమని మరోసారి వ్యాఖ్యానించారు. నిరంజన్ రెడ్డి వనపర్తిని సరస్వతీ నిలయంగా తీర్చిదిద్దాడని మెడికల్, నర్సింగ్, ఇంజనీరింగ్, ఫిషరీస్, బీఎస్సీ అగ్రికల్చర్, పీజీ కళాశాల వంటి కళాశాలలను వనపర్తికి తెచ్చి హైదరాబాదు వెళ్లే పని లేకుండా చేశాడని అలాగే రోడ్ల విస్తరణ కూడా అద్భుతంగా చేపట్టాడని కొనియాడారు.

మహాభారతంలో విధురుడు అన్నీ తెలిసి మౌనంగా ఉన్నట్లు ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారో అర్థం కావడం లేదని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విస్మయం వ్యక్తం చేశారు. పక్క నియోజక వర్గానికి చెందిన మంత్రి వచ్చి వనపర్తి రాజకీయాల్లో తల దూరుస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన హయాంలో పేదలకు, జర్నలిస్టులకు ఇచ్చిన ప్లాట్లను నిర్దాక్షిణ్యంగా తొలగించినా చిన్నారెడ్డి ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. దమ్ము ధైర్యం ఉంటే కొత్త ఇంటి స్థలాలు ఇవ్వాలి కానీ ఇచ్చిన వాటిని లాగేసుకుని గూండా గిరి సాగదని అవసరమైతే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. నిరుపేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలకు ఎన్ఓసీ తెచ్చి ఇవ్వాలని చిన్నారెడ్డిని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు రావుల చంద్రశేఖర రెడ్డి,అంజయ్య యాదవ్, ఆల వెంకటేశ్వర రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ముఖ్య నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రజిని సాయి చంద్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## సంప్రదాయ వైద్యానికి ఆదరణ

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 29: సంప్రదాయ వైద్యానికి ఆదరణ లభిస్తుందని ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ పి.కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఆయుర్వేద ఆసుపత్రిలో ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని ఆయుర్వేద దినోత్సవం నిర్వహించారు. ధన్వంతరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. ఆయుర్వేద వైద్యం దేశ వారసత్వ సంపద అని, మారుతున్న కాలంతో పాటు ఆయుర్వేదానికి ప్రస్తుతం ఆదరణ పెరుగుతుందన్నారు. అనేక ఆరోగ్య సమస్యలకు ఈ భారతీయ సాంప్రదాయ వైద్యం చక్కగా పనిచేస్తుందన్న నమ్మకం ప్రజల్లో అధికమవుతుందన్నారు. సహజ సిద్ధమైన వనమూలికలు, వంటింట్లో లభించే దినుసులు, ప్రకృతి సిద్ధంగా దొరికే పలు పదార్థాల సమ్మిళితం ఆయుర్వేదమని తెలిపారు. ఇతర వైద్య సేవలకు ప్రత్యామ్నాయంగా ఆయుర్వేద వైద్య విధానం విస్తరిస్తుందని గుర్తు చేశారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఆయుర్వేద వైద్య విద్యను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఔషధాల మొక్కలను విరివిగా పెంచేలా ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రమేష్, డాక్టర్ జ్వలిత, డాక్టర్ మీరాజ్, డాక్టర్ ప్రియాంక, ఫార్మసిస్టులు రమేష్ మహేష్ పాల్గొన్నారు.

## వెటర్నరీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సట్ల వెంకట్

తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 30: మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన పశు వైద్యాధికారి డాక్టర్ సట్ల వెంకట్ వెటర్నరీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంఘ రాష్ట్ర బాధ్యులు డాక్టర్ వెంకట్ నియామకాన్ని ప్రకటించా రు. ఆయన గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పశు వైద్య సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా, రాష్ట్ర ఉపాధ్యక్షునిగా, వరంగల్ జిల్లా పశువైద్యుల సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేసి పశు వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. పీఆర్సీ అమలు చేసేందుకు, 500 నూ తన పశు వైద్యులను భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించడంలో డాక్టర్ వెంకట్ సఫలీకృతమయ్యారు. ఇప్పటివరకు మహబూబాబాద్ జిల్లా డిఆర్డిఏ ఏపీడిగా పనిచేసి తదనంతరం మాతృ సంస్థ అయిన పశుసంవర్ధక శాఖకు వెళ్లారు. ప్రస్తు తం మెదక్ జిల్లా పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భం గా డాక్టర్ వెంకట్ మాట్లాడుతూ.. పశువైద్యుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని, సంఘ బలోపేతానికి అంకితభావంతో పనిచే స్తానని తెలిపారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర బాధ్యులకు కృతజ్ఞతలు.



## 30న తొర్రూర్‌లో డయల్ యువర్ డీఎం వి.పద్మావతి

- టిఎస్ఆర్టిసి డిపో మేనేజర్ తొర్రూర్

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 29: డిపో పరిధిలోని ఆయా రూట్లలోని బస్సుల గురించి, బస్టాండ్ లోని మౌలిక సదుపాయాల గురించి ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించేందుకు ఈ నెల 30వ తేదీ బుధవారం సాయంత్రం నాలుగు గంటల నుండి, ఐదు గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తొర్రూరు డిపో మేనేజర్ శ్రీమతి వి. పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిపో అభివృద్ధికి ప్రయాణికుల సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విలువైన సలహాలు సూచనలను వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఫోన్ ద్వారా 99592 26053 ఈ నెంబర్ కు తెలియజేయవచ్చని వారన్నారు.



## అన్నదానం అభినందనీయం

- తొర్రూరు సిఐ జగదీష్

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 29: పట్టణ కేంద్రంలో పేద ప్రజలకు ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని తొరూరు సిఐ కె.జగదీష్ అన్నారు.డివిజన్ కేంద్రంలోని జయశంకర్ సర్కిల్ లో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని సీఐ జగదీష్ ప్రారంభించి మాట్లాడారు. గత తొమ్మిది సంవత్సరాల కాలం నుండి మండలంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ మన్ననలు పొందుతున్న స్వచ్ఛంద సంస్థ 3 నెలల కాలంగా పుట్టిన రోజు, వివాహాది శుభకార్యాలు పురస్కరించుకుని దాతలను భాగస్వామ్యులు చేస్తూ ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అందులో భాగంగా తన పుట్టినరోజున ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం తృప్తినిస్తుందని చెప్పారు. పేద ప్రజలకు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఫౌండర్ సిరికొండ విక్రమ్ కుమార్, సంస్థ ప్రతినిధులు కొత్త వెంకట్ రెడ్డి, మియాపురం రమాకాంత్, కాసోజు రాజేష్, మద్దెల సంతోష్, ఎనమాల శ్రీధర్, నక్క మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# చట్టాలను అతిక్రమిస్తే కఠిన శిక్షలు

**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. రజిని**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్**

పౌరులు చట్టాలను అతిక్రమిస్తే కఠిన శిక్షలు తప్పవని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. రజని అన్నారు. మంగళవారం ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతోపాటు పిల్లలు విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మైనర్ పిల్లలు వాహనాలను నడపడం చట్టరీత్యా నేరం, వాహనాదారులకు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. త్రిబుల్ రైడింగ్ పాల్పడితే శిక్షలు కఠినంగా ఉంటాయన్నారు. మైనర్ పిల్లలపై లైంగిక దాడులకు పాల్పడితే పోక్సో చట్టం ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయన్నారు. బాల కార్మికుల చేత పనులు చేయించడం చట్ట వ్యతిరేకమన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక టెక్నాలజీతో సైబర్ నేరాలు



పెరిగిపోతున్నాయి అన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. లోక్ అదాలత్ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవలు అమలు అవుతున్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. లోకదాలత్ సేవలకు టోల్ ఫ్రీ నెంబర్. 15100 సంప్రదించాలన్నారు. లోక్ అదాలత్ లో ఇరువర్గాల కక్షదారులకు రాజి మార్గం ద్వారా సెటిల్మెంట్ చేయడం జరిగింది. ఆప్పీల్ చేసుకునే అవకాశం లేదన్నారు. న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు దేగల కృష్ణయ్య మాట్లాడుతూ మహిళా సమస్యల పరిష్కారం కోసం ఎన్నో చట్టాలు ఉన్నాయని వాటిని ఉపయోగించుకుంటే ఎంతో



ప్రయోజనం కలుగుతుందన్నారు. సఖి కేంద్రం నిర్వాహకురాలు ఎం కవిత మాట్లాడుతూ సఖి కేంద్రం ఆధ్వర్యంలో మహిళలకు పలు సేవలు అందించబడుతున్నాయని బాల్య వివాహాలకు పాల్పడరాదన్నారు కళాశాల ప్రధానాచార్యులు రాజశేఖర్, అధ్యాపకులు , విద్యార్థులు మరియు లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యువకుడి ప్రాణం తీసిన ఆన్‌లైన్ గేమ్

**వరంగల్ నేటి ఫోకస్ న్యూస్**

ఆన్‌లైన్ గేమ్స్ ఆడి అప్పుల పాలై బీటెక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన హైద రాబాద్‌లో చో టుచేసుకుంది. వరం గల్ జిల్లా కడారి గూడెం గ్రా మానికి చెందిన బత్తిని గణేశ్(20) హైద రాబాద్‌లోని ఘట్ కేసర్ వద్ద ఉన్న ఓ కాలేజీలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసైన గణేశ్ భారీగా అప్పులు చేశాడు. ఇటీవల కాలేజీ ఫీజు కట్టేందుకు తల్లి దగ్గర రూ.80 వేలు తీసుకొని, వాటిని కూడా గేమ్‌లో పోగొట్టుకున్నాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన గణేశ్ సోమవారం పురుగుల మందు తాగి చనిపోయాడు.

# మహారాష్ట్రలోని దీగ్రస్ నియోజకవర్గంలో కాంగ్రెస్ దే విజయం

**ధీగ్రస్ నియోజకవర్గ ఇన్చార్జి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



మహారాష్ట్రలోని దీగ్రస్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మాణిక్ రావు కాక్రే ఘన విజయం సాధించబోతున్నారని నియోజకవర్గ ఇన్చార్జ్, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం మాణిక్ రావు ఠాక్రే నామినేషన్ దాఖలు కార్యక్రమానికి ఆయనతోపాటు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రస్ నియోజకవ ర్గానికి తనను ఎన్నికల ఇన్చార్జిగా కాంగ్రెస్ అధిష్టానం నిర్మించిందని గుర్తు చేశారు. పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయం కోసం అహర్నిశలు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# అనారోగ్య జర్నలిస్టు బాధితుడికి జర్నలిస్టుల అండ



**-50 వేలు సమకూర్చిన జర్నలిస్టు కొండన్న యాదవ్**

**-అభినందించిన సహజర్నలిస్టులు**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

కొత్తకోటకు చెందిన ఓ సీనియర్ జర్నలిస్ట్ అనారోగ్యం బారిన పడి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న బాధిత కుటుంబానికి మరో సీనియర్ జర్నలిస్టు ఆర్థిక తోడ్పానందించారు. కొత్తకోట మండల నమస్తే తెలంగాణ దినపత్రిక రిపోర్టర్ గా కొనసాగుతున్న శ్రీనివాసచారి గత కొంతకాలంగా లివర్ సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన తర్వాత తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న టియుడబ్ల్యూజే ఐజేయు ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కొండన్న యాదవ్ బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. ఈ క్రమంలో మంగళవారం ఆయనతో పాటు యూనియన్ నాయకులు రవీందర్ రెడ్డి, రమేష్ పోలిశెట్టి బాలకృష్ణ ప్రశాంత్ శ్యాంసుందర్ రెడ్డి నవీన్ గౌడ్ వెంకట్ గౌడ్ గోపాలకృష్ణ పురుషోత్తం యాదవ్ రవీందర్ యాదవ్ తదితరులు శ్రీనివాస్ చారి సతీమణి ప్రభావతికి 50 వేలు అందజేసి ధైర్యం చెప్పారు.



# తాగునీటి కలుషితంపై ప్రత్యేక చొరవ తీసుకోవాలి

**సమస్యలను పరిష్కరించాలని వాటర్ వర్క్స్ మేనేజర్ కు వినతి: కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్**

**ఫోకస్ న్యూస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ అక్టోబర్ 29:**

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 150వ డివిజన్ లో వివిధ ప్రాంతాలలో త్రాగునీటి కలుషిత సమస్యతో చాలామంది ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, 150వ డివిజన్ కార్పొరేటర్ కొంత దీపిక నరేష్ అన్నారు. మంగళవారం నాడు మారేడుపల్లిలోని హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్.ఎస్.బి సెక్షన్ ఆఫీస్ లో మేనేజర్ స్రవంతిని కలిసి, మురుగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని చర్చించారు. స్పందించిన మేనేజర్ స్రవంతి సమస్యను సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

# సంగారెడ్డి జిలా SP శ్రీ రూపేష్ జీనియస్ స్కూల్ విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్స్ బహూకరణ

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) అక్టోబర్ : 29**

గౌరవనీయులు సంగారెడ్డి జిల్లా SP శ్రీ రూపేష్ IPS జీనియస్ స్కూల్ అఫ్ ఎక్సలెన్స్ , సదాశివపేట విద్యార్థులకు అక్టోబర్ నెలIIT–జీజుజు /NEET/OLYMPIAD టెస్ట్ నందు ప్రథమ, ద్వితీయ ర్యాంకర్స్ కు మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమము లో పాఠశాల కరెస్పాండంట్ రఘు వర్ధన్ రెడ్డి , ప్రిన్సిపాల్ ప్రణిత ,వైస్ ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్ , ఉపాధ్యాయ బృందం లక్ష్మి, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

# పెద్ద గొల్ల నరేష్ కురుమ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరము





ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కో ఆర్డినేటర్ భామిని) రఘుపతి) అక్టోబర్ : 29

పెద్దగొల్ల నగేష్ కురుమ (%ూచీఖ%) జన్మదిన సందర్భంగా వెంకటాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది ఈ యొక్క రక్తదాన శిబిరంలో సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన బ్లడ్ బ్యాంక్ వాళ్లు నిర్వహించినారు ఈ యొక్క నిర్వహణలో 30 మంది రక్తదానం చేయడం జరిగింది ఈ యొక్క రక్తదానాన్ని గ్రామ పెద్దలందరూ కూడా మెచ్చుకోవడం జరిగింది మరియు అదే రకంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను కూడా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో, శ్రీనివాస్ రెడ్డి, నరేష్ గౌడ్, కొత్తగొల్ల మల్లేశం, బాబుజి, ఎస్ లక్ష్మణ్, పోచారం వెంకటేశం, ఏ శ్రీకాంత్, డి నవీన్, శివకుమార్, ఏ, ఎం శ్రీకాంత్, జి ప్రశాంత్, జి సత్యనారాయణ, జె జనార్ధన్, ఓ బుచ్చన్న, సోమశేఖర్, రమేష్, టి మల్లయ్య, టి సాయి కుమార్ పాల్గొనడం జరిగింది



# ఏఐసిటీయు రాష్ట్ర కమిటీలో కేసముద్రం నాయకులకు స్థానం

### రాష్ట్ర కమిటీ సభ్యులుగా మరిపెల్లి మొగిలి, జాటోత్ బిచ్యానాయక్ నియామకం

కేసముద్రం(నేటి ఫోకస్ న్యూస్)అక్టోబర్ 29

ఎంసిపిఐ అనుబంధ సంఘం అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం (ఏఐసిటియు) రాష్ట్ర కమిటీ లో కేసముద్రానికి సముచిత స్థానం దక్కింది. కరీంనగర్ లో ఈనెల 28, 29 తేదీల్లో నిర్వహించిన ఎఐసిటియు రాష్ట్ర ప్రథమ మహాసభలను సభల్లో కేసముద్రానికి చెందిన మర్రిపెల్లి మొగిలి, జాటోత్ బిచ్యానాయక్ లను రాష్ట్ర కమిటీ సభ్యులుగా నియమించారు. ఈ మేరకు ఎఐసిటియు రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి నర్సయ్య, కార్యదర్శి చంద్రశేఖర్ ఆదేశాలు జారీ చేసినట్లు మర్రిపెల్లి మొగిలి, జాటోత్ బిచ్యానాయక్ లు కేసముద్రంలో మంగళవారం తెలిపారు. కార్మిక సమస్యలపై నిరంతరం పోరాటం చేసే బాధ్యతను రాష్ట్ర నాయకత్వం తమకు అప్పగించిందని తెలిపారు. తమకు రాష్ట్ర కమిటీ లో స్థానం కల్పించినందుకు ఎఐసిటియు రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి నర్సయ్య, కార్యదర్శి చంద్రశేఖర్ లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# దీపావళి లోపు కార్మికులకు అందరికీ బోనస్ ఇవ్వాలి

### CITU జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్

ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్ టౌన్)అక్టోబర్ :29



సదాశివపేట ప్రాంతంలో ఉన్న అన్ని పరిశ్రమలలో మరియు బట్టల దుకాణాలు, ప్రైవేట్ ఆసుపత్రులు, ప్రైవేట్ స్కూల్స్ కాలేజీలలో పనిచేస్తున్న కార్మికులు ఉద్యోగస్తులు అందరికీ 1965 బోనస్ చట్ట ప్రకారం ప్రతి ఒక్కరికి దీపావళి పండగ లోపు బోనస్ ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు

సదాశివపేట ప్రాంతంలో అనేక సంస్థలలో అనేక మంది కార్మికులు సంవత్సరాలు తరబడి పని చేస్తున్నారు పరిశ్రమల్లో ప్రైవేటు స్కూల్స్ కాలేజీలో ప్రైవేటు ఆసుపత్రి లలోబట్టల దుకాణాలలో సిబ్బంది, పనిచేస్తున్న వారికి బోనస్ సకాలంలో ఇవ్వడం లేదన్నారు

ఏ సంస్థలైన ఎవరైనా కార్మికుడు 30 రోజులు పని చేస్తే బోనస్ ఇవ్వాలని నిబంధన ఉంది అన్నారు 1965 బోనస్ చట్ట ప్రకారం సంస్థలలో 30 రోజులు పని చేసిన కార్మికులకు అందరికీ దీపావళి పండగ లోపు బోనస్ ఇవ్వాలని ఆయన హెచ్చరించారు బోనస్ ఎగొట్టాలని అనేక పరిశ్రమ యజమాన్యాలు ప్రయత్నాలు చేస్తున్నాయి కాంట్రాక్టు క్యాజువల్ ఔట్సోర్సింగ్ ఫిక్స్ టర్మ్ ఎంగేజ్ కార్మికులకు రకరకాల పేర్లతో పరిశ్రమలో కార్మికులతో పని చేయించుకుంటున్నారు వారికి చట్టపరమైన సౌకర్యాలు ఇవ్వడం లేదన్నారు. అన్ని సంస్థలలో పనిచేస్తున్న వారికి బోనస్ ఇవ్వాలి తెలంగాణ రాష్ట్రంలో దసరా దీపావళి పెద్ద పండగలు ఈ పండగల సందర్భంగా బోనస్ ఇవ్వకపోతే ఎలా అని ఆయన అన్నారు కార్మికులు పనిచేస్తేనే సంస్థల యజమానులకు లాభాలు వస్తున్న విషయం అందరికీ తెలుసు అన్నారు కార్మికుల శ్రమ దోపిడీ చేస్తూ బోనస్ ఎగ్గొట్టాలని చూస్తున్న యజమానులపై లేబర్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఏ సంస్థలలో అయినా బోనస్ ఇవ్వకపోతే సిఐటియు నాయకత్వాన్ని సంప్రదించాలని ఆయన అన్నారు లేబర్ అధికారులు తక్షణమే స్పందించి అన్ని సంస్థలలో పనిచేసే కార్మికులకు బోనస్ ఇప్పించాలని అన్నారు దీపావళి పండుగ లోపు బోనస్ గనుక ఇవ్వకపోతే ఆ పరిశ్రమల ముందు అన్ని సంస్థల ముందు ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.



# 108 వాహనంలో ప్రసవం

## బిడ్డ తల్లి క్షేమం

నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 29 దంతాలపల్లి



మండలం ఈరోజు ఉదయము బోయిన సుస్మిత గ్రామము దాన కొండ పురిటి నొప్పితో బాధపడుతుండగా 108 సమాచార%శీ% ఇవ్వగా వెంటనే 108 సిబ్బంది స్పందించి దంతాలపల్లి %జూష్ట్రఏ% నుండి మహబూబాబాద్ తీసుకెళు ్తండగా మార్గమధ్యలో పురిటి నొప్పులు ఎక్కువ అవటంతో వాహనాన్ని మధ్యలో ఆపి వారికి ఉన్న నైపుణ్యతతో ప్రస్తుత కాన్పు చేయడం జరిగింది ఇందులో పండంటి ఆడబిడ్డకు జన్మనివ్వడం జరిగింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు వీరిని మహుబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఇందులో తొర్రూరు 108 సిబ్బంది ఈఎంటి ఉదయ్ కుమార్ పైలట్ ఏనుగంటి రమేష్ ను కుటుంబ సభ్యులు అభినందించారు. సరైన సమయంలో 108 స్పందించినందుకు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్త చేశారు

# హెూంగార్డ్ కుటుంబానికి 30 లక్షల ప్రమాద బీమా అందజేత

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు అక్టోబర్ 29



వరంగల్ హెూ ంగార్డ్ కుటుం బానికి 30 లక్షల ప్రమాద బీమా అందజేతతోలిసారిగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదంలో మరణించిన హెూం గార్డ్ కుటుంబానికి వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సోమవారం రూ. 30 లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ హెూంగార్డ్ విభాగానికి చెందిన వి. సుధాకర్ మామూనూర్ నాల్గవ పటాలంలో విధులు నిర్వహిస్తుండగా, గత ఆగస్టు 13వ తేదిన మామూనూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో హెూంగార్డ్ సుధాకర్ మరణించారు.